క్లుప్తంగా

‘వేద’లో ఉచిత స్వర్ణ ప్రాశన



జనగామ: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న వేద ఆయుర్వేద పంచకర్మ-వెల్‌నెస్ హాస్పిటల్‌లో సోమవారం పుష్యమి నక్షత్రం పురస్కరించుకుని డాక్టర్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో 0 నుంచి 16 ఏళ్ల లోపు పిల్లలకు ఉచిత స్వర్ణ ప్రాశన అందించారు. ఆయన మాట్లాడుతూ స్వర్ణ ప్రాశన పిల్లల్లో మేథాశక్తికి, ఎముకల పటిష్ఠత, జీర్ణశక్తి, చర్మకాంతి తదితర వాటికి ఉపయోగపడుతుందన్నారు. పిల్లలు నిద్రలో నుంచి లేచిన తర్వాత ఉదయం 30 నిమిషాల పాటు సూర్యకాంతిలో ఉండాలన్నారు. అలాగే రోజు అరగంట పాటు యోగా చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. కాగా 126 పిల్లలకు స్వర్ణ ప్రాశణ ఇవ్వడం జరిగిందన్నారు.

ఎమ్మెల్యే పర్యటన



జనగామ/బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని 29, 11, 5, 6, 2, 28, 12 తదితర వార్డుల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పర్యటించి పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్లు, నాయకులు ఎండీ సమ్మద్, మసిఉర్ రెహమాన్, మల్లిగారి రాజు, గజ్జెల నర్సిరెడ్డి, సువార్త, ఉడుగుల కిష్టయ్య, ఉడుగుల నర్సింహులు, ధర్మపురి శ్రీనివాస్, ఉల్లెంగుల సందీప్, వీరస్వామి తదితరులు ఉన్నారు. అలాగే బచ్చన్నపేట మండలంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకొని మాట్లాడారు. ఆయన వెంట రైతు బంధు సమితి జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, వడ్డెపల్లి మల్లారెడ్డి, సిద్దిరాం రెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

ప్రజాపాలనకు మరోసారి పట్టంకట్టడం ఖాయం

దేవరుప్పుల: అసెంబ్లీ ఎన్నికల మాదిరి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాపాలనకు అద్దం పట్టే కాంగ్రెస్‌కు ఓటర్లు మరోసారి పట్టంకట్టడం ఖాయమనీ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు కోలుకొండ, చిన్న, పెద్దమడూరు, సింగరాజుపల్లి, నీర్మాల, కామారెడ్డిగూడెం, ధర్మాపురం తదితర గ్రామాల్లో పోలింగ్ సరళిని ఆమె పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సత్యనారాయణ, పెద్దులు తదితరులు ఉన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరును చూసి ప్రజలు అనతి కాలంలోనే మార్పుకోరుకుంటున్నారనీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు ధర్మాపురం, మాధాపురం, కడవెండి తదితర గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు.ఓరుగల్లు ఓటర్లు చైతన్యవంతులనీ, వాస్తవాల్ని పరిగణలోకి తీసుకోని ఉద్యమప్రాంత ప్రతిష్ఠతకు పట్టంకడతారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్, ఈదునూరి నర్సింహ్మారెడ్డి తదితరులు ఉన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలో ఆదివారం రాత్రి పిడుగుపాటుతో రైతు బొంకూరి భిక్షపతికి చెందిన పాడి ఆవు మృతిచెందింది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. భిక్షపతి పాలు అమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం తమ కొట్టం వద్ద ఆవును, లేగదూడను కట్టేశాడు. అయితే రాత్రి కురిసిన భారీ వర్షం, పిడుగుపాటుతో ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. ఉదయం కొట్టం వద్దకు వెళ్లిన భిక్షపతి ఆవు పిడుగుపాటుతో మృతి చెంది ఉండటాన్ని గమనించి రోధించాడు. దాదాపు రూ.60వేలు విలువైన ఆవు మృతిచెందిందని, ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

పిడుగుపాటుకు కాలిన బార్దాన్ సంచులు

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండలం తిర్మలగిరి గ్రామంలో ఆదివారం రాత్రి పడిన పిడుగుపాటుతో ధాన్యం కొనుగోలు కేంద్రంలోని బార్దాన్ సంచులు కాలిపోయాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా సిబ్బంది వచ్చే సరికే సంచులు కాలిపోయాయి.



జనగామ వ్యవసాయ మార్కెట్ పోలింగ్ కేంద్రంలో సాయంత్రం ఆరు దాటినా బారులుదీరిన ఓటర్లు



పాలకుర్తి: పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ అభ్యర్థి కావ్య



జనగామ: ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్

జనగామ: టీపీసీసీ అధికార ప్రతినిధి రాజిరెడ్డి



జనగామ: బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి



జనగామ: జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త సుగుణాకర్‌రాజు



జనగామ: కాంగ్రెస్ యువ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి

ఓటెత్తిన ప్రజలు

రఘునాథపల్లి: జిల్లా వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. జనగామ పట్టణంతోపాటు గ్రామాల్లోని ఆయా పోలింగ్ బూత్‌ల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. రఘునాథపల్లి మండలంలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. 44,141 మంది ఓటర్లకు గాను 56 పోలింగ్ బూత్‌లలో 76.45 శాతం పోలింగ్‌తో 33,750 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కాగా 12 గంటల వరకు ఓటర్లు బారులుదీరారు. మండలంలోని ఇబ్రహీంపూర్ 142 బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో గంట సేపు ఓటర్లు నిరీక్షించారు. అయ్యవారిగూడెంలో విద్యుత్ సమస్య కారణంగా అరగంట పాటు పోలింగ్ నిలిచింది. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మండలంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో చిన్నాచితక సంఘటనలు మినహా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సజావుగా, ప్రశాతంగా జరిగింది. ఘన్‌పూర్ నియోజకవర్గంలో 78.54 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్డీఓ డీఎస్ వెంకన్న తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ ముస్క రాజు, ఎస్‌ఐ నాగరాజు ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకున్నారు. మండలంలోని స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి పోలింగ్ కేంద్రాలను సీపీ అంబర్ కిషోర్‌ఝూ సందర్శించారు. కాగా ఘన్‌పూర్ పోలింగ్‌కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ వేర్వేరుగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

పాలకుర్తి: మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. పలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్య సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు.

నర్మెట: మండలంలో 17 గ్రామ పంచాయతీల పరిధిలోని 22 పోలింగ్ బూత్‌ల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 15,519 ఓట్లు పోల్‌కాగా 7,810 మంది పురుషులు, 7,709 మంది స్త్రీలు తమ ఓటుహక్కును వినియోగించుకోగా 76.89 శాతం పోలింగ్ నయోదు అయినట్లు అధికారులు తెలిపారు. కాగా, మండలకేంద్రంలోని పోలింగ్ స్టేషన్‌ను డీసీపీ సీతారాం, సీఐ మినుకూరి వెంకట రమణ, ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. గండిరామారంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ గద్దల పద్మ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మల్కపేటలో పోలింగ్ బూత్ వరకు వచ్చిన ఓటరు తనకు డబ్బులు, మద్యం అందలేదని డబ్బులు ఇస్తేనే ఓటు వేస్తానని తిరిగి వెళ్లడంతో సర్ది చెప్పిన సిబ్బంది తిరిగి పోలింగ్ బూత్‌కు తీసుకెళ్లారు.



నర్మెట: పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న డీసీపీ సీతారాం



దేవరుప్పుల: ఓటేసిన ధన్వంతి దంపతులు తదితరులు

జనగామ రూరల్: మండలంలో పెద్దపహాడ్ గ్రామంలో 208వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడం కొంత సేపు ఓటింగ్ ప్రక్రియ నిలిపోయింది. అలాగే గానుగుపహాడ్‌లోని 210 బూత్‌లో పోలింగ్ గంట వరకు నిలిచి పోవడంతో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. శామీర్‌పేటలో మండలంలోని 43 పోలింగ్ బూత్‌లో దాదాపు 73 శాతం ఓటింగ్ పోలైనట్లు అధికారులు తెలిపారు. శామీర్‌పేటలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవీందర్ ఓటర్లకు అందించే వైద్యసేవలు పరిశీలించారు. పెంబర్తిలో డీసీసీ అధ్యక్షుడి కోడలు దివ్యారెడ్డి పోలింగ్ కేంద్రానికి రాగా బీఆర్‌ఎస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో 80 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎల్లంల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అప్పిరెడ్డిపల్లెలో ఓటేసిన పద్మశ్రీ సమ్మయ్య



శామీర్‌పేటలో ఓటుహక్కు వినియోగించుకున్న బాలింత



పెంబర్తిలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు



నర్మెట: గద్దల పద్మ దంపతులు



చిల్పూరులో.. ఎంపీపీ సరిత

చిల్పూరు: ఓటేసిన శ్రీధర్‌రావు



బచ్చన్నపేట: ఓటేసిన ప్రవీణ్

తరిగొప్పుల: మండల వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 15,717 మంది ఓటర్లు ఉండగా 12,060 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 76.76 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మండలకేంద్రంలోని 157, బోజ్యాతండాలో 153 పోలింగ్ బూత్‌లలో కొంత సేపు ఈవీఎం మిషన్లు మొరాయించగా మరమ్మత్తులు చేయడంతో తిరిగి పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగింది.

చిల్పూరు: మండలంలో జరిగిని ఎంపీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నష్కల్‌లో ఈవీఎం బటన్ లోపలికి వెళ్లడంతో 20 నిమిషాల పాటు ఓటింగు నిలిచిపోయింది. మండలంలో 60 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.

బచ్చన్నపేట: మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లోని 47 బూతుల్లో పార్లమెంట్ పోలింగ్ ముగిసింది. తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీఓ రఘురామకృష్ణలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల అధికారులు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించారు. మండలంలోని గోపాల్‌నగర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, లింగంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి వీరాభిమాని బొడ్డు ప్రవీణ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జఫర్‌గఢ్: మండలంలో 43 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును ప్రజలు వినియోగించుకున్నారు. సూరారం గ్రామంలో వీవీప్యాడ్ సంబంధించిన మిషన్ కొద్ది సేపు మొరాయించడంతో ఎన్నికల అధికారులు సరిచేయడంతో పోలింగ్ యాథావిదిగా కొనసాగింది. మొత్తం మండల వ్యాప్తంగా 75 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాగా, జఫర్‌గఢ్ పోలింగ్ కేంద్రాన్ని సీపీ అంబర్‌కిషోర్‌ఝూ సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై రవి యాదవ్ తెలిపారు.

లింగాలఘణపురం: మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 79.16 శాతం పోలింగ్ జరిగింది. 32,701 మంది ఓటర్లకు 25,889 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగగా ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 46 శాతం పోలింగ్ జరిగింది. అడిషినల్ డీసీపీ సురేశ్ నెల్లుట్ల, కుందారం, చీటూరు, నవాబుపేట, లింగాలఘణపురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. నేలపోగులలో ఈవీఎం 40 నిమిషాలు మొరాయించడంతో తిరిగి మరమ్మతు చేయడంతో పోలింగ్ యథావిధిగా కొనసాగింది. మండలంలోని క్లైం, లింగాలఘణపురం పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర నెల్లుట్ల, లింగాలఘణపురం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

కొడకండ్ల: మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కొడకండ్ల, రంగాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కొడకండ్ల, రామవరం, మొండ్రాయి గ్రామాల్లో మాజీ మంత్రి దయాకర్‌రావు పర్యటించి పోలింగ్ సరళిని తెలుసుకొన్నారు. రంగాపురంలో పోలింగ్ సరళిని తెలుసుకునేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రాగా బీఆర్‌ఎస్ శ్రేణులు అక్కడకు చేరుకొని జైతెలంగాణ, బీఆర్‌ఎస్ జిందాబాద్, కాంగ్రెస్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేయడంతో ఇరువర్గాల మధ్య కొంత వాగ్వాదం చోటుచేసుకొని ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకొని ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయారు.

దేవరుప్పుల: మండల వ్యాప్తంగా 78 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చౌడూరు, రంబోజీగూడెంలో ఈవీఎంలు మొరాయిస్తే సత్వరమే చర్యలు చేపట్టారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్‌లు, వైద్యసేవలు, తాగు నీటీ వసతి, నీడ కోసం టెంట్లు వేసి మౌలిక వసతులు కల్పించారు. అప్పిరెడ్డిపల్లెలో పద్మశ్రీ పురస్కార గ్రహీత గడ్డం సమ్మయ్య, మాధాపురంలో జెడ్పీ మాజీ చైర్‌పర్స్, టీపీసీసీ సభ్యులు లాకావత్ ధన్వంతి, లక్ష్మీనారాయణనాయక్, నీర్మాలలో జెడ్పీటీసీ పల్ల భార్గవిసుందర్‌రామిరెడ్డి, సీతారాంపురంలో ఎంపీపీ బస్వసావిత్రిమల్లేషం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



నూతనంగా ఓటేసిన యువతులు



జనగామ రూరల్: ఓటేసిన ముత్తిరెడ్డి దంపతులు



వైద్యసేవలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ



బచ్చన్నపేట: పోలింగ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్



రఘునాథపల్లి: బారులుదీరిన ఓటర్లు



బచ్చన్నపేట: ఓటేసిన జెడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి దంపతులు



జఫర్‌గఢ్: కూనూర్‌లో..



జఫర్‌గఢ్: ఓటేసిన ఆర్యవైశ్య మహిళలు



లింగాలఘణపురంలో..



తరిగొప్పుల: క్యూలో ఉన్న ఓటర్లు



వీల్‌చైర్‌లో వృద్ధురాలిని తీసుకెళ్తున్న జీపీ సిబ్బంది



దేవరుప్పుల: పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



కొడకండ్ల: మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు



దివ్యాంగుడిని తీసుకొస్తున్న యువకులు



ఓటేసిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్



ఘన్‌పూర్‌లో బారులుదీరిన ఓటర్లు



స్టేషన్‌ఘన్‌పూర్: ఓటేసిన సింగపురం ఇందిర



నర్మెట: మల్కపేటలో క్యూలైన్‌లో ఓటర్లు



తరిగొప్పుల: ఓటేసిన ఎంపీపీ దంపతులు

తడిసిన ధాన్యం



చిల్పూరు: మండలంలోని నష్కల్ గ్రామంలో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి కొనుగోలు కేంద్రంలోని ధాన్యంపై కప్పిన పరదాలు గాలికి ఎగిరిపోవడంతో 15 మంది రైతులకు చెందిన 150 క్వింటాళ్ల ధాన్యం తడిసి కొట్టుకుపోయింది. బాధిత రైతులు గాదె రవి, మొగిళి, రాజు మాట్లాడుతూ సోమవారం కాంటా వేస్తామని ఆదివారం రాత్రి మబ్బులను చూసి ధాన్యం కుప్పలపై పరదాలు కప్పినట్లు తెలిపారు. అయితే ఈదురుగాలుతో కురిసిన వర్షానికి ధాన్యం కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ పాశం శిరీషసురేష్, మాజీ సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్ కొనుగోలు కేంద్రానికి వెళ్లి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

విద్యుత్ సంస్థకు తీవ్ర నష్టం

- విరిగిపోయిన కరెంట్ స్తంభాలు
- 8 మండలాలు.. 23 సబ్‌స్టేషన్ల పరిధి

జనగామ రూరల్: జిల్లా వ్యాప్తంగా ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షంతో విద్యుత్ సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లింది. చాలా చోట్ల 33కేవీ పవర్‌లైన్ల ఇన్సులేటర్లు పగిలిపోయాయి. జనగామ సర్కిల్ 33కేవీ పరిధిలో 11, 11కేవీ పరిధిలో 5, ఎల్‌టీలో 14 విద్యుత్ స్తంభాలు, కొన్ని ట్రాన్స్‌ఫార్మర్‌లు నెలకొరిగాయి. 18కి పైగా ఇన్సులేటర్లు దెబ్బతినగా రెండు లైన్లు తెగిపోయాయి. సోమవారం ఎన్నికల నేపథ్యంలో సంస్థ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పులు చేపట్టారు. సమస్య తీవ్రంగా ఉన్న జఫర్‌గఢ్ మండలంలోని ఉప్పుగల్లు, తిమ్మంపేట, కూనూర్, చిల్పూర్, ఫత్తేపూర్ గ్రామాల్లో ఉదయం 4 గంటల వరకు సమయం పట్టింది.

అర్ధరాత్రి సబ్‌స్టేషన్‌ను సందర్శించిన సీఎండీ

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదివారం రాత్రి ఒంటిగంట సమయంలో సందర్శించారు. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురవగా ఘన్‌పూర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తెల్లవారితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున అర్ధరాత్రి సబ్‌స్టేషన్‌కు చేరుకుని పరిస్థితులను తెలుసుకుని త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేశారు. స్వయంగా ఆయన పనులను పర్యవేక్షించారు. ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతి సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, ఫిర్యాదులను టోల్ ఫ్రీ నంబర్ 1800 425 0028 లేదా 1912 నంబర్‌కు చేయాలని పేర్కొన్నారు. సీఎండీ వెంట సీజీఎం టి.సదర్‌లాల్, డీఈలు హుస్సేన్‌నాయక్, అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

ఈవీఎంల రిసెప్షన్ సెంటర్ పరిశీలన



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి తీసుకునే రిసెప్షన్ సెంటర్‌ను పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రన్వీర్‌చంద్ సోమవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడారు. జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ విజయ్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జనగామ: పట్టణంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన 20వ వార్డు యూత్ నాయకులు చుక్క కుమార్ సోమవారం మృతి చెందాడు. కాగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వార్డుకు చేరుకొని మృతదేహంపై పుష్పగుచ్ఛం వేసి నివాళులర్పించి, బాధితకుటుంబాన్ని ఓదార్చారు. పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ లక్ష్మీ శ్రీశైలం, వార్డు అధ్యక్షులు రాజు, సెక్రెటరీ నర్సింహులు, నర్సిరెడ్డి, శ్రీశైలం, సందీప్, శ్రీను, శ్రవణ్, అరుణ్, మరాఠీ శ్రీశైలం, వినోద్ ఉన్నారు.